# శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానము ,వేములవాడ
# కరీంనగర్ జిల్లా [తెలంగాణ]

వేములవాడ శ్రీరాజరాజేశ్వర క్షేత్రము దక్షిణ భారత సుప్రసిద్ధ పుణ్యక్షేత్రము లలో నొకటిగా తెలంగాణా రాష్ట్రములోని పుణ్యక్షేత్రములలో అగ్రగామిగా "**దక్షిణకాశి**"గా "**హరిహరక్షేత్రం**"గా వాసిగాంచి భక్తుల పాలిట కల్పతరువుగా విరాజిల్లుతున్నది. ఆది దేవుడైన పరమశివుడు ఇచట రాజరాజేశ్వర నామంతో పార్వతీదేవి (శ్రీరాజరాజేశ్వరి దేవి) మరియు శ్రీలక్ష్మీగణపతి సమైతుడై వెలసి భక్తుల పూజలలందుకొంటూ వారి మనోభీష్టములను నెరవేర్చుచున్నాడు.హరిహరులకు భేదము లేదన్న పురాణోక్తికి తార్కాణంగా శ్రీమహావిష్ణువు ఇచట శ్రీఅనంతపద్మనాభ స్వామి నామంతో వెలసి క్షేత్ర పాలకునిగా విశేష పూజలందుకొంటున్నాడు.అందువలన ఇది హరిహర క్షేత్రమై ఆలరారుచున్నది.

## స్థల పురాణము [పౌరాణిక ప్రాశస్తి]

**వేదవ్యాస ప్రణీతమైన భవిష్యోత్తర పురాణాంతర్గత రాజేశ్వర ఖండమున ఈ క్షేత్ర ప్రాశస్త్యం లిఖింపబడినది.**

పరమశివుని వాహనము, ధర్మదేవతకు ప్రతిరూపమైన శ్రీ నందీశ్వరుడు ఇచట శ్రీ స్వామి వారి అభిషేకార్థం తన శృంగము (కొమ్ము) తో పాతాళగంగను రప్పించినాడు. అది ధర్మకుండమైనది.మహిషాసుర వధానాంతరం మహిషాసురమర్దనీ దేవి ఇట్టి ధర్మకుండము నందు స్నామాచరించి శుచి అగుటకు ఆ అమ్మవారని స్పర్శించి తరించుటకు సార్థ త్రికోటి(మూడన్నర కోట్లు)తీర్థరాజములు ఈ పావన ధర్మకుండములో చేరినవి.అందువలన ఇట్టి పావన ధర్మకుండము నందు స్నానమాచరించిన వారికి సమస్త పుణ్య తీర్థరాజములందు స్నానమాడిన పుణ్యఫలం దక్కుతుందని చెప్పబడింది.

దేవేంద్రుడు వృత్రాసురవధ వలన తనకు చుట్టుకున్న బ్రహ్మహత్యా పాతకమును తన గురువు బృహస్పతి సలహాపై, ఈ క్షేత్రమందు శ్రీ స్వామి వారిని అర్చించి తొలగించుకున్నట్లు తెలియుచున్నది.

సూర్యుడు దక్షయజ్ఞమందు హవిస్సు పొందినందుకు ఈశ్వరాహ్వాన లోప కారణంగా, అతని బహువులు (కిరణాలు) కాంతి విహీనమైనవి.అట్టితరి దేవతల సలహాపై ఈ క్షేత్రంలో **100** సంవత్సరముల తపస్సు చేసి రపుర్బాహు లబ్దడైనట్లు గాథ కలదు.

త్రేతాయుగంబునపురుషోత్తముండగుశ్రీరామచంద్రుడు జనకునాజ్ఞ పరిపాలింప, సీతాలక్ష్మణ సహితుడై దండకారణ్యమున సంచరించుచూ ఇచ్చటికి వచ్చి యొక రాజహంసము క్షేత్రేశు నారాధించుట చూచి,క్షేత్ర మహత్యమును ఎరిగినవాడై, భస్మసురుద్రాక్షలంకారుడై రాజశ్వరునర్చించి శివదీక్ష గ్రహించెనని, తెలియుచున్నది.

ద్వాపరంబున పాండునందనులు అడవుల సంచరించుచూ,మార్కండేయ మహాముని వలన నీక్షేత్ర మహిమ నెరిగి యుండుటకు వచ్చి వేదవ్యాస ప్రభోధాను సారముగ ధర్మనందనుడు శ్రీరాజేశ్వరుని,భీమసేనుడు భీమేశ్వరుని,పార్థుడు బాలరాజేశ్వరుని, నకుల సహాదేవులు సోమేశ్వరోమామహేశ్వరులను భక్తి శ్రద్ధలతో పూజింప ఆయాదేవతలు ప్రసన్నులై ధర్మజునకు దివ్వశంఖమును,భీమసేనునకు మహతియనెడి గదయును, అర్జునకు దివ్యచాపమును, నకులసహదేవులకు సుఘోష మణిపుష్పకములనెడి శంఖములను అనుగ్రహ ఫలముగా నొసంగిరి.దౌప్రది యఖండ సౌభాగ్యమును బొందెను.

**<u>చారిత్రక విశిష్ఠతః-</u>**

శ్రీరాజరాజేశ్వర క్షేత్రమున గల శిలాశాసన సంపద, శిధిల శిల్పఖండికలు, విగ్రహములు మొదలగు వాటి మూలమున పురావస్తు శాఖ వారు చేసిన పరిశోధన వలన పూర్వమిదియెక సువ్యవస్థిత రాజధాని నగరమనియు –చాళుక్య రాజులు సపాదలక్ష **(11/4 లక్షల)** భూమిని క్రీ.శ **750** మొదలు క్రీ.శ.**973** వరకు రాజ్యము ఏలి వేములవాడ చాళుక్య రాజులని శాశ్వత కీర్తినొందిరని తెలియుచున్నది. చాళుక్య రాజులలో మొదటివాడు వినయాదిత్య యుద్ధమల్లుడు – అతని తర్వాత ఆరికేసరి – నరసింహదేవుడు అనువారు పాలించిరని హరికేసరి శాసనము వలన తెలియుచున్నది. ఈ చాళుక్యులు శైవముతో బాటు జైనమతమును కూడా ఇతోధికముగా ఆరాధించినారు.

సుప్రసిద్ద కన్నడ కవి "పంపమహకవి" రెండవ కేసరి అను చాళుక్య రాజు కాలములో వేములవాడలో యుండి సంస్కృత భారతమును అప్పటి కన్నడ భాషలో రచించెనని కరీంనగర్ జిల్లా గంగాధర గ్రామములోని బొమ్మలమ్మ గుట్టకు చెక్కించబడిన పంపనీ తమ్ముడు జినవల్లభుని పెద్ద శిలాశాసనము వల్ల తెలియుచున్నది.

**<u>ఆలయ నిర్మాణముః</u>**-ఈ ఆలయము **750-973** శతాబ్దముల మధ్య కాలమున నిర్మితమైనట్లు చెప్పబడుచున్నది.ద్వాపర కలియుగ సంధి సమయమున జగము దుష్టజన సంకీర్ణంబగుచుండ శ్రీరాజరాజేశ్వరుడు ధర్మ గుండమున గుప్తుడాయెను. చంద్ర వంశస్థుడు,మాళవ దేశాధి పతి అయిన రాజరాజనరేంద్రుడు తనకు సంక్రమించిన కుష్టు రోగము నుండి విముక్తి పొందుటకు భారతావని లోని ఎన్నియో తీర్థరాజములు పుణ్యక్షేత్రమలు దర్శించినను రోగ విముక్తినొందక తుదకు తెలంగాణా ప్రాంతములోని

ఈ దివ్య క్షేత్రానికి వచ్చి పావన ధర్మగుండములోని నిర్మలోదకమును దోసిలితో త్రాగినంతనే కుష్ఠు రోగ విముక్తుడాయెను.పావన ధర్మకుండము ప్రాంతములోనే నిద్రించెను.నిద్రలో అతనికొక స్వప్నము కలిగి ధర్మకుండస్థ రాజేశ్వరుడు తనను వెలుపలికి తీసి తనకొక ఆలయమును నిర్మించమని ఆజ్ఞాపించెను.నిజరోగ నిర్ముక్తుడైన రాజు నిర్మలతను,మనఃశాంతిని కలిగించిన ఈ ప్రదేశమును శ్రీరాజరాజేశ్వరుని కొరకు దేవాలయమును నిర్మించి ధర్మకుండమునకు మెట్లు నిర్మించెను.

ఈ దేవాలయము 6 ఎ (II) గా పబ్లికేషన్ కాబడి U/s 43 ప్రకారముగా రిజిస్ట్రేషన్ చేయబడి కమీషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ,హైదరాబాద్ వారి పరిపాలనా పరిధిలోయుండి సంయుక్త కమీషనర్ హోదా కలిగియున్నది.

ఈ దేవాలయంలో పూజావిధానము ప్రధానముగా స్మార్థ ఆగమంలో నిర్వర్తించబడును. అయితే క్షేత్రపాలకుడైన అనంత పద్మనాభస్వామి వారికి మరియు ఆలయ ప్రాకారములో వెలసియున్న శ్రీ సీతారామ చంద్ర స్వామి వారికి మరియు గ్రామములో వెలసియున్న శ్రీ వేణుగోపాలస్వామి వారలకు పాంచరాత్ర ఆగమ విధానాన పూజలు నిర్వర్తించబడును.

**<u>శ్రీస్వామి వారి ఆవరణలో నెలకొనియున్న అనుబంధ ఆలయములుః-</u>**

శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయము, శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయము, శ్రీకాలభైరవ స్వామి ఆలయము , శ్రీ ఆంజనేయ స్వామి ఆలయము, శ్రీ బాలరాజేశ్వర స్వామి ఆలయము, శ్రీదక్షిణామూర్తి స్వామి ఆలయము, శ్రీ సుబ్రమణ్యస్వామి ఆలయము, బాలాత్రిపురసుందరిదేవి ఆలయము, శ్రీఉమామహేశ్వర స్వామి ఆలయము,శ్రీ సోమేశ్వర స్వామి ఆలయము,శ్రీ మహిషాసుర మర్ధిని అమ్మవారి ఆలయము,,శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయము,శ్రీ విఠలేశ్వర స్వామి ఆలయము,కోటిలింగాలు.

**<u>వేములవాడ గ్రామము నందు నెలకొనియున్న అనుబంధ ఆలయములుః-</u>**

శ్రీ వేణుగోపాల స్వామి ఆలయము,శ్రీభీమేశ్వర స్వామి దేవాలయము, శ్రీ బద్దిపోచమ్మ అమ్మవారి దేవాలయము, శ్రీ నగరేశ్వరాలయము, శ్రీ మంటప ఆంజనేయ స్వామి ఆలయము, శ్రీ ఉప్పుగడ్డ ఆంజనేయ స్వామి ఆలయము, శ్రీ కేదారీశ్వర స్వామి ఆలయము , శ్రీ మహలక్ష్మి అమ్మవారి ఆలయము.

## <u>ఆలయ వేళలు మరియు నిత్యపూజలుః-</u>

| క్రమ సంఖ్య | నిత్యపూజలు | వేళలు |
|---|---|---|
| **1)** | మంగళ వాయిద్యములు | ఉ. **4-00** గం.ల నుండి **4-10** గం వరకు |
| **2)** | సుప్రభాత సేవ & ప్రభాత హారతి | ఉ. **4-10** గం.ల నుండి **4-30** గం వరకు |
| **3)** | సర్వదర్శనము | ఉ. **4-30** గం.ల నుండి **4-45** గం వరకు |
| **4)** | ఆలయ శుద్ధి | ఉ. **4-45** గం.ల నుండి **5-00** గం వరకు |
| **5)** | గోపూజ | ఉ. **5-00** గం.ల నుండి **5-15** గం వరకు |
| **6)** | ప్రాతఃకాల పూజ | ఉ. **5-15** గం.ల నుండి **6-15** గం వరకు |
| **7)** | నిత్యకళ్యాణం | ఉ.**10-30** గం.ల నుండి మ. **12-10** గం వరకు |
| **8)** | మధ్యాహ్నిక పూజ: నివేదన& అన్నపూజ | ఉ.**11-40** గం.ల నుండి మ.**12-10** గం వరకు |
| ప్రతి సోమవారము, మాస శివరాత్రి & శని త్రయోదశి రోజులలో మధ్యాహ్న పూజ & నివేదన & అన్నపూజ మ.*2-30* గం.ల నుండి మ.*3-00* గం వరకు నిర్వహించబడును | | |
| **9)** | ప్రదోశకాల పూజ | సా. **6-00** గం.ల నుండి **7-00** గం వరకు |
| **10)** | నిశికాల పూజ | రా. **9-00** గం.ల నుండి **10-00** గం వరకు |
| **11)** | పవళింపు సేవ | రా.**10-00** గం.ల నుండి మ.**10-20** గం వరకు |
| ఏకాదశి,ద్వాదశి,సంక్రమణ, బహుళ అష్టమి మాస శివరాత్రి మరియు అమావాస్య మున్నగు తిథులు లేని సోమ మరియు శుక్ర వారములందు ఏకాంతసేవ నిర్వహించబడును. | | |

**<u>ఆర్జిత సేవలుః-</u>**

| క్రమ సంఖ్య | ఆర్జితసేవ | రుసుము | వేళలు |
|---|---|---|---|
| **12)** | శ్రీ స్వామివారి అభిషేక పూజ | **200/-** | సోమవారము రోజున ఉ. **7-00** నుండి మ.**2-30** వరకు మిగిలిన రోజులలో ఉ.**7-00** నుండి ఉ.**11-30** వరకు |
| **13)** | రుద్రాభిషేకము [గర్భాలయంనందు] | **600/-** | సోమవారము రోజున ఉ. **7-00** నుండి మ.**2-30** వరకు మిగిలిన రోజులలో ఉ.**7-00** నుండి ఉ.**11-30** వరకు |
| **14)** | శ్రీ స్వామి వార్ల కళ్యాణము | **1000/-** | ఉ. **10-30** నుండి మ.**12-30** వరకు |
| **15)** | కుంకుమ పూజ | **150/** | ఉ. **6-00** నుండి రా.**9-00** వరకు |
| **16)** | పల్లకిసేవ | **200/-** | సా.**7-00** నుండి |
| **17)** | పెద్దసేవ | **350/-** | పల్లకిసేవ అనంతరము |
| **18)** | మహా పూజ | **250/-** | రా.**7-30** నుండి రా.**8-30** వరకు |
| **19)** | ఆకుల పూజ | **100/-** | రా.**7-30** నుండి రా.**8-30** వరకు |
| **20)** | ఆకుల పూజ | **600/-** | రా.**7-30** నుండి రా.**8-30** వరకు [ ఆది,సోమ మరియు శుక్ర వారములలో] |
| **21)** | సత్యనారాయణ స్వామి వ్రతము | **400/-** | మ. **1-00** నుండి |
| **22)** | మహా లింగార్చన | **1000/-** | సా.**6-30** నుండి |
| **23)** | కోడె మొక్కుబడి | **100/-** | ఉ. **6-00** నుండి రా.**9-00** వరకు |
| **24)** | ప్రత్యేక కోడె మొక్కుబడి | **200/-** | ఉ. **6-00** నుండి రా.**9-00** వరకు |
| **25)** | గండాదీప అర్చన | **5/-** | ఉ. **6-00** నుండి రా.**9-00** వరకు |

**<u>శాశ్వత పూజల వివరములు:-</u>**

| క్ర. సం. | పూజపేరు | రుసుము |
|---|---|---|
| **1)** | రుద్రాభిషేకము [నాగిరెడ్డి మండపములో] | **1500/-** |
| **2)** | రుద్రాభిషేకము [మహా మండపములో] | **3000/-** |
| **3)** | శ్రీ స్వామి వార్ల కళ్యాణము | **5000/-** |
| **4)** | కుంకుమ పూజ | **1000/-** |
| **5)** | మహా పూజ | **1000/-** |
| **6)** | కోడె పూజ | **1000/-** |
| **7)** | అన్నపూజ | **1000/-** |
| **8)** | మహా లింగార్చన | **5000/-** |
| **<u>భీమేశ్వరాలయములో శాశ్వత పూజలు</u>** | | |
| **9)** | భీమేశ్వర స్వామి అభిషేకము | **516/-** |
| **10)** | నవగ్రహ పూజ | **516/-** |
| **11)** | ద్వాదశ జ్యోతిర్లింగ అభిషేకము | **516/-** |

పైన పేర్కొనబడిన శాశ్వత పూజల స్కీం యందు సభ్యులుగా చేరు ఉభయదాతలు నిర్ణీత సొమ్మును **SBH/ANB** నుండి **D.D.** కార్యనిర్వహణాధికారి,శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానము వేములవాడ గారి పేర తీసుకొని అదే అడ్రసుకు పంపుచూ పూజచేయించు తేది/తిథి మరియు పూర్తి అడ్రస్ తెలిపినచో వారు కోరిన రోజున సంవత్సరమునకు ఒక రోజు పూజ జరిపించబడును.

**శాశ్వత పూజల కాలపరిమితి 10 సంవత్సరముల వరకు మాత్రమే వర్తించును.**

**శాశ్వత అన్నదానము:-**

ఈ పుణ్య క్షేత్రానికి స్వామి వారి దర్శనార్థము విచ్చేసే భక్తులకు స్వామి వారి అన్నప్రసాదము అందించు సంకల్పముతో **1990** వ సంవత్సరము విజయ దశమి రోజున శాశ్వత అన్నదాన పథకము ప్రారంభించబడినది.ఇట్టి మహోత్కృష్ట కార్యక్రమమునందు పాలుపంచుకునే సదవకాశము దాతలకు కల్పించబడినది.ఈ క్రింద పేర్కొనబడిన విరాళము సొమ్ము చెల్లించిన దాత పేర వారు కోరిన రోజున అన్నదానము జరుపబడును.

| క్ర. సం. | నిత్యాన్నదాన పథగకము వివరములు | రుసుము |
|---|---|---|
| **1)** | మహారాజ పోషకులు(అభిషేకము,అన్నపూజ, కుంకుమపూజ) | **10,116/-** |
| **2)** | పోషకులు (అభిషేకము, కుంకుమపూజ) | **5,000/-** |
| **3)** | సాధారణ సభ్యులు (అభిషేకము) | **1,116/-** |
| **4)** | ఒక రోజు అన్నదానము | **351/-** |

పైన పేర్కొనబడిన విధముగా శాశ్వత అన్నదాన పథకమునకు విరాళములు పంపగోరు ఉభయదాతలు సొమ్మును **SBH/ANB** నుండి **D.D**. చైర్మెన్, శ్రీ రాజరాజేశ్వర నిత్యాన్నదాన చారిటబుల్ ట్రస్ట్, వేములవాడ గారి పేర తీసుకొని అదే అడ్రసుకు పంపుచూ పూజచేయించు తేది/తిథి మరియు పూర్తి ఆడ్రస్ తెలిపినచో వారు కోరిన రోజున సంవత్సరమునకు ఒక రోజు అన్నదానము జరిపించబడును.

**అన్నదానమునకు చెల్లించు విరాళములపైన సెక్షన్ 80 (G) క్రింద ఆదాయపు పన్ను మినహాయింపు కలదు.**

## మాసోత్సవములు

1) ఆరుద్ర నక్షత్రోత్సవము
2) పునర్వసు నక్షత్రోత్సవము
3) రేవతి నక్షత్రోత్సవము
4) మాస శివరాత్రి

## వార్షికోత్సవములు

1. మహాశివరాత్రి
2. శివకళ్యాణము
3. ఉగాది
4. శ్రీరామనవమి
5. హనుమజయంతి
6. శంకరజయంతి
7. నృసింహజయంతి
8. ఆషాడ ఏకాదశి
9. గణపతి నవరాత్రోత్సవములు
10. శ్రీ దేవి నవరాత్రోత్సవములు
11. దీపావళి
12. గీతాజయంతి
13. ముక్కోటి ఏకాదశి
14. అధ్యయనోత్సవాలు

## గోశాలః-

భక్తులు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతము వారు వారికి చెందిన కోడెలను / ఆవులను శ్రీస్వామి వారికి సమర్పిస్తారు. ఆవులు అరుదుగా సమర్పించబడుతాయి.అట్టి భక్తులచే సమర్పించు కోడెలు/ఆవుల నిర్వహణ కొరకు దేవస్థానము నందు రెండు గోశాలలు నిర్వహింపబడుచున్నవి.కోడెలు భక్తులు శ్రీ స్వామి వారికి సమర్పించు కోడె మొక్కు బడి (ఆర్జిత సేవ టికెట్ ధర **100/- & 200/-)** యందు వినియోగించబడును. గోశాలలయందు ఎల్లప్పుడు 200 ల కోడెలను కోడెమొక్కుబడి కొరకు అట్టి పెట్టుకొని మిగిలిన కోడెలను ఎప్పటికప్పుడు శ్రీయుత కమీషనర్ , దేవాదాయ ధర్మాదాయ శాఖ వారు అనుమతించియున్న ప్రకారము ,గోశాల ఫెడరేషన్ హైదరాబాద్ వారికి ఉచితముగా ఇవ్వడము జరుగుచున్నది.

## సంస్కృత విద్యా సంస్థలుః-

ఈ దేవస్థానము వెరుగు నుండి వేములవాడ గ్రామమందు సంస్కృత పాఠశాల ( 6 నుండి 10 తరగతుల వరకు ) మరియు సంస్కృత కళాశాల( రెండు సంవత్సరముల ప్రీ డిగ్రీ కోర్సు మరియు మూడు సంవతరముల బి.ఎ.ఎల్. డిగ్రీ కోర్స్) నిర్వహింప బడుచున్నవి.అట్లే కరీంనగర్ పట్టణం మందు ఒక సంస్కృత పాఠశాల నిర్వహించ బడుచున్నది. ఇట్టి పాఠశాల మరియు కళాశాలలయందు విద్యార్థినీవిద్యార్థులకు ఉచిత విద్యా బోధనతో బాటు విద్యార్థులకు హాస్టల్ సౌకర్యము మరియు విద్యార్థినిలకు ఉపకార వేతనము సమకూర్చబడుచున్నవి.

## భారత్ గ్యాస్ ఏజెన్సిః-

దేవస్థానమునకు భారత్ గ్యాస్ ఏజెన్సీ కేటాయింపబడి సుమారు **3,000** కనెక్షన్లతో నిర్వహింబడుచున్నది. ప్రసాదముల తయారీ ,అన్నదాము నిర్వహణ,క్యాంటిన్ నిర్వహణ మరియు సంస్కృత విద్యాసంస్థల హాస్టల్ నిర్వహణ మున్నగు వాటి భారత్ గ్యాస్ ఏజెన్సి నుండి వినియోగించుకొనుట జరుగుచున్నది.

## <u>భక్తుల సౌకర్యములు:-</u>

- స్వల్ప అద్దెతో దేవస్థానము ధర్మశాలల యందు వసతి.
- డార్మెటరీల నిర్వహణ
- వేసవి కాలములో చలువ పందిళ్ళ ఏర్పాటు
- స్వల్ప చార్జీపై క్లాక్ రూం
- నీటి కుళాయిలు మరియు హ్యాండ్ బోర్ల ద్వారా త్రాగు నీరు సరఫరా మరియు రద్దీ దినములందు క్యూలైన్లలో భక్తులకు ఉచితముగా వాటర్ ప్యాకెట్ల సరఫరా
- సులభ్ వారి ద్వారా ప్రజా మరగుదొడ్ల నిర్వహణ.
- క్యూలైన్స్ / శ్రీ స్వామి వారి ఉచిత దర్శనము
- శ్రీ స్వామి వారి ఉచిత అన్న ప్రసాదము [ నిత్యాన్నదాన పథకము ]
- తక్కువ ధరతో దేవస్థానము క్యాంటిన్ యందు భోజనము
- వాహనముల నిలుపుకొనుటకు పార్కింగ్ స్థలములు
- సానిటేషన్ నిర్వహణ
- విద్యుత్ సౌకర్యమునకై జనరేటర్ ఏర్పాటు

## <u>వసతి గృహములు:-</u>

| క్రమ సంఖ్య | వసతి గృహముపేరు | గదుల సంఖ్య | రేటు |
|---|---|---|---|
| 1) | రాజేశ్వర పురము [A-] | 04 | 750-00 |
| 2) | రాజేశ్వర పురము | 27 | 350-00 |
| 3) | పార్వతీ పురము | 88 | 200-00 |
| 4) | నందీశ్వర కాంప్లెక్స్ [A- Suits] | 08 | 2000-00 |
| 5) | నందీశ్వర కాంప్లెక్స్ [A-] | 56 | 1000-00 |
| 6) | నందీశ్వర కాంప్లెక్స్ | 112 | 750-00 |
| 7) | లక్ష్మి గణపతి కాంప్లెక్స్ | 88 | 250-00 |
| 8) | శివపురము | 46 | 150-00 |
| 9) | శంకరపురము | 58 | 50-00 |
| 10) | భీమేశ్వర గెస్ట్ హౌస్ | 02 | 2000-00 |
| | | 489 | |

**<u>సెక్యూరిటి ఏర్పాట్లు:-</u>**

1) స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ [ 2 హెడ్ కానిస్టేబుల్స్ + 10 కానిస్టేబుల్స్]
2) **36** మంది హోంగార్డ్స్
3) **01** బర్గులర్ అలారమ్
4) **103** సి.సి. కెమెరాలు
5) **16** డి.వి.ఆర్.లు
6) **21** మానీటర్స్
7) **27** ఫైర్ ఎక్స్ టింగ్విషర్స్
8) **10** హ్యాండ్ హెల్డ్ మెటల్ డిటెక్ట్ ర్స్
9) **05** డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్స్
10) **02** బ్యాగ్ స్కానర్స్
11) **01** అండర్ వెహికిల్ స్కానర్స్

**<u>దత్తత దేవాలయములు:-</u>**

1) శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయము,నాంపల్లిగ్రామము,కరీంనగర్ జిల్లా
2) శ్రీ సీతారామ స్వామి దేవాలయము, మామిడిపెల్లి గ్రామము,కరీంనగర్ జిల్లా
3) శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయము మరియు శివాలయం, నారాయణ పూర్ గ్రామము, కరీంనగర్ జిల్లా
4) శ్రీ చంద్ర మౌళీశ్వర స్వామి దేవాలయము, పర్లపల్లి గ్రామము,కరీంనగర్ జిల్లా
5) శ్రీ వేంకటేశ్వరాలయము , సిరోల్ గ్రామము ,వరంగల్ జిల్లా.

## శ్రీ స్వామి వారిని దర్శించవచ్చు భక్తుల సంఖ్య [సుమారుగా]

| క్రమ సంఖ్య | దర్శించు దినములు | దర్శించు భక్తులు |
|---|---|---|
| **1)** | సోమవారము | సుమారు **20,000** నుండి **25,000** మంది |
| **2)** | ఆది వారము | సుమారు **8,000** నుండి **10,000** మంది |
| **3)** | శుక్రవారము మరియు ఇతరసెలవు రోజులలో | సుమారు **4,000** నుండి **6,000** మంది |
| **4)** | సాధారణ దినములలో | సుమారు **2,000** నుండి **3,000**మంది |
| **5)** | మహాశివరాత్రి జాతర **3** రోజులు | సుమారు **3** నుండి **4** లక్షల మంది |
| **6)** | శ్రీ సీతారామచంద్ర స్వామి వార్ల కళ్యాణము రోజున | సుమారు **50,000** నుండి **75,000**మంది |

## రవాణా సౌకర్యములుః-

| క్రమ సంఖ్య | ప్రాంతము | వేములవాడకు గల దూరము |
|---|---|---|
| **1)** | హైదరాబాద్ నుండి | **160** కి.మీ. దూరం |
| **2)** | వరంగల్ మరియు హన్మకొండ నుండి | **110** కి.మీ. దూరం |
| **3)** | కరీంనగర్ నుండి | **32** కి.మీ. దూరం |
| **4)** | నిజామాబాద్ నుండి | **110** కి.మీ. దూరం |
| **5)** | జగిత్యాల నుండి | **50** కి.మీ. దూరం |
| **6)** | కామారెడ్డి నుండి | **65** కి.మీ. దూరం |

## ఫోన్ నంబర్లు వెబ్‌సైట్ మరియు ఈ-మెయిల్ వివరములుః-

**STD-08723**

కార్యాలయము: **236040**

విచారణకార్యాలయము: **236018**

శాశ్వతపూజల విభాగముః**238517**

**Email: eo_vemulawada@yahoo.-o.in**
**endow-eovemula@gov.in**
**Website: www.vemulawadatemple.org**

## <u>ఆలయ ముఖ్య ఆదాయ వనరులుః-</u>

1) హుండీల ద్వారా
2) కొడెమ్రెక్కుబడి టికెట్ల ద్వారా
3) వేలాల ద్వారా
4) ఆర్జిత సేవల టికెట్ల ద్వారా
5) ధర్మశాలల కిరాయిల ద్వారా
6) ప్రసాదముల అమ్మకము